నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

NIRMAL

పేజీలు : 12
PAGES



సోన్ : ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్ రెడ్డి



మంచిర్యాల అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం తింటున్న విద్యార్థులు



ఆదిలాబాద్‌లో అల్పాహారం తింటున్న విద్యార్థిని

## టిఫిన్ పెట్టి మేలు చేస్తుండ్రు..



నేను వడ్డాడి నుంచి రోజూ పాఠశాలకు వస్తాను. దూర ప్రాంతాల నుంచి వచ్చే నాలాంటి వారు పొద్దున సమయానికి పాఠశాలకు రావాలంటే తినకుండా వచ్చుడే అయితది. ఇప్పుడు ఈ అల్పాహార పథకంతో ఇక్కడే మా కడుపు నిండుతది. పొద్దున తినిరాకుంటే, ఆకలితో చదువులంటే ఇబ్బందైతది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారు నాలాంటి పిల్లలకు మేలు చేసేలా మంచి పనిజేసింద్రు మధ్యాహ్నం అన్నం కూడా ఇక్కడే తింటున్నం. ఇప్పటికే మాకు పుస్తకాలు, యూనిఫాం ఫ్రీగా ఇస్తున్నరు. పెద్ద పెద్ద స్కూళ్లలో ఉన్నట్లే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నరు. ఇగ మేం మంచిగ చదువుకునేందుకు ఇంతకన్న ఏం కావాలె. కేసీఆర్ సారుకు థ్యాంక్స్. **-టీ శృతి, పదో తరగతి**

# అల్పాహారం.. విద్యార్థులకు వరం

.. మధ్యపేజీలో

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అట్టహాసంగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం**

- సోన్‌లో మంత్రి అల్లోల, మందమర్రిలో విప్ బాల్క సుమన్ శ్రీకారం
- ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్లు, కలెక్టర్లు
- విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసిన ప్రజాప్రతినిధులు
- ఉమ్మడి జిల్లాలో 2,67,768 మందికి ప్రయోజనం
- ఆనందంలో సర్కారు స్కూళ్ల విద్యార్థులు, తల్లిదండ్రులు

**సర్కారు బడుల్లో** సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యనందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, నిరుపేద విద్యార్థుల కడుపునింపేందుకు మరో వరంలాంటి పథకాన్ని తీసుకొచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, కలెక్టర్లు 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'ను శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించి.. వారితో కలిసి అల్పాహారం ఆరగించారు. నాలుగు జిల్లాల్లో 2,67,768 మందికి ప్రయోజనం చేకూరనుండగా, పిల్లలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

*- మంచిర్యాల, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



భైంసా టౌన్: విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

## నేడు మంచిర్యాలకు మంత్రి హరీశ్‌రావు

- మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్న వైద్యారోగ్యశాఖ మాత్యులు
- రూ.140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ.85 కోట్లతో నిర్మించే పద్దనపల్లి లిఫ్ట్‌కు భూమి పూజ
- చెన్నూర్ పట్టణంలో 50 పడకల దవాఖాన ప్రారంభం
- రోడ్ షో, బహిరంగ సభకు జన సమీకరణపై దృష్టి



..2లో

**రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి** తన్నీరు హరీశ్‌రావు శనివారం మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఆయాచోట్ల రూ. 140 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. చెన్నూర్‌లో రోడ్‌షో, దొనబండలో భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా, పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించి విజయవంతం చేసేందుకు నాయకులు ఏర్పాట్లు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భారీ కటౌట్‌లు, జెండాలతో ప్రధాన వీధులన్నీ గులాబీమయమయ్యాయి.

*- మంచిర్యాల, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



ఆదిలాబాద్‌లో ఫంక్షన్ హాల్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామన్న

## అవకాశమిస్తే మరింత అభివృద్ధి

- సీఎం కేసీఆర్‌తోనే సుపరిపాలన సాధ్యం
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- అశోక్ బుద్ధ విహార్‌లో రూ.కోటితో ఫంక్షన్ హాల్ నిర్మాణం